క్లుప్తంగా

నివాళి



నివాళులు అర్పిస్తున్న భరత్

కుప్పం రూరల్: మండలంలోని టి. సదుమూరుకు చెందిన వైఎస్సార్ సీపీ బూత్ ఇన్‌చార్జి కర్ణామూర్తి తల్లి పద్మమ్మ (63) మంగళవారం హఠాన్మరణం చెందారు. ఇది తెలుసుకున్న కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఆ గ్రామానికి వెళ్లి పద్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కర్ణామూర్తిని పరామర్శించారు. కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్ ఆయన వెంట ఉన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ



నిఖిల్

శాంతిపురం: మండలంలో తులసినాయనపల్లె వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూలులో ఆరవ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో మఠం ప్రాథమిక పాఠశాల విద్యార్థి నిఖిల్ ప్రతిభ చాటాడు. మంగళవారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో 75/100 మార్కులతో నిఖిల్ టాపర్‌గా నిలిచినట్టు హెచ్‌ఎం సుగుణకుమారి తెలిపారు. ఉపాధ్యాయులు వెంకట సుబ్బారావు, హేమావతి శిక్షణతో అతను ఎంపికయ్యాడని హెచ్‌ఎం పేర్కొన్నారు.

భక్తిప్రపత్తులతో అగ్నిగుండ ప్రవేశం



అమ్మవారి ఉత్సవమూర్తి ఊరేగింపు

గుడుపల్లె: మండలంలో ఒంటిపల్లె గ్రామ సమీపంలోని ప్రసన్న శ్రీ రాళ్లగంగమాంబ ఆలయంలో మంగళవారం అగ్నిగుండం పచ్చిగెరిగెను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. 12 రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణంతో ముస్తాబు చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టు వస్త్రాలతో అలంకరించి సింహవాహనంపై కొలువు దీర్చారు. పచ్చిగెరిగెతో పలక వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు అనంతరం ఆలయం వద్ద అగ్నిగుండంలో భక్తులు అమ్మవారి ఉత్సవమూర్తి, పచ్చిగెరిగెతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. కొంత మంది భక్తులు ఉపవాసాలతో అగ్నిగుండంలో దిగారు. అగ్ని గుండం ప్రవేశానికి భారీగా భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రి ఆలయం వద్ద భక్తుల కాలక్షేపం కోసం పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.



పౌరాణిక నాటక ప్రదర్శన


జోరుగా ప్రచారం



గంద్రాజుపల్లెలో ప్రచారం చేస్తున్న నాయకులు

గంగవరం: గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. ఒకవైపు వైఎస్సార్‌సీపీ, మరో వైపు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ అభ్యర్థులను గెలిపించాలంటూ కరపత్ర ప్రచారం చేస్తున్నారు. ప్రచారాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు దూకుడు పెంచారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలంటూ మంగళవారం ఓటర్లను అభ్యర్థించారు. పోలింగ్ రోజున ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ కోరారు. గంద్రాజుపల్లె, మామడుగు, తదితర పంచాయతీల్లో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, రాధాక్రిష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో నాయకులు

గంగవరం: మండలంలోని మామడుగు పంచాయతీ కోటగురివేపల్లెకు చెందిన బాబు, విజయ, రాజేష్ తమ కుటుంబాలతో సహా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రప్ప, గిరిరాజారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, నరసింహారెడ్డి, మాజీ సరచ్ శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

బాబూ..నిన్ను నమ్మం..

నీ మేనిఫెస్టో నమ్మం

- పంచాయతీ స్థాయిలో మేనిఫెస్టో!
- చంద్రబాబు హామీల గారడీకి పరాకాష్ట
- ఓట్ల కోసం ఏం జిమ్మిక్కులప్పా అని నోరెళ్లబెడుతున్న జనం



హామీలతో ప్రజలను బురిడీలతో కొట్టించడంలో తానో సిద్ధహస్తుడని టీడీపీ అధినేత మరోసారి చాటుకున్నారు. ప్రజాగళం పేరిట మంగళవారం తనతోపాటు పవన్‌కళ్యాణ్ ముఖచిత్రంతో చంద్రబాబు ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేశారు. అయితే దీనికన్నా ముందే రెండ్రోజుల క్రితం గుడుపల్లె మండలంలో ఇంటింటా టీటీడీ నాయకులు ఎన్నికల ప్రచారంలో పంపిణీ చేసిన 'పంచాయతీ మేనిఫెస్టో' కరపత్రాలు చర్చనీయాంశమయ్యాయి. పంచాయతీ ప్రాతిపదికన తీసుకుని అభివృద్ధి చేస్తామంటూ 50 పైచిలుకు అంశాలను పేర్కొనడం, మధ్యలో చంద్రబాబు, ఎడమవైపు లోకేష్, ప్రధాని నరేంద్రమోదీ, ఎడమవైపు పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ చిత్రాలతో 'పంచాయతీ వికాస పత్రం' ఉండటం గమనార్హం! ఇందులో అంశాలు చూసి ఓట్ల కోసం ఏం జిమ్మిక్కులప్పా బాబూ అని నోర్లెళ్లబెడుతున్నారు! ఇది సాధ్యమయ్యే పనేనా? అని చర్చించుకుంటున్నారు.

గుడుపల్లె: చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె సరికొత్త ×పంచాయతీ మేనిఫెస్టో× గారడీతో ప్రజల ఇళ్ల ముందు కరపత్రాల రూపంలో ప్రత్యక్షమయ్యారు. పంచాయతీలో 750 వరకూ కుటుంబాలు ఉన్నాయి 3వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వీరిలో వన్నెకుల క్షత్రియుల ఓట్లే అధికం. మండల కేంద్రమైన గుడుపల్లె గ్రామ పంచాయతీలో కాడేపల్లె, మిట్టూరు, గుడుపల్లె కాలనీ ఉన్నాయి. వాస్తవానికి జగనన్న నవరత్నాల పథకాలు జనంలోకి బాగా వెళ్లాయి. వారి నోట పథకాల పేర్లు నానుతున్నాయి. అయితే ఎంతగా ప్రచారం చేసినా టీడీపీ అధినేత హామీలను జనం నమ్మడం లేదని భావించిన ఆ పార్టీనేతలు హామీలతో గుడుపల్లె పంచాయతీ మేనిఫెస్టోను దట్టించారు. ఇంటింటా ఆ కరపత్రాలను పంచుతున్నారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం గుడుపల్లె గ్రామ పంచాయతీ గ్రామాలకే ఇలా మేనిఫెస్టో ప్రకటించడంతో మిగిలిన 17 గ్రామ పంచాయతీల టీడీపీ నేతలు మండిపడుతున్నారు. గుడుపల్లె గ్రామ పంచాయతీలోని గ్రామాలకు ప్రకటించిన 'మేనిఫెస్టో' పనులు చేయాలంటే సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు అవుతుందని, ఇది ఆచరణ సాధ్యమేనా? అని ఆ పార్టీ నాయకుల్లోనే చర్చకు దారితీసింది. చంద్రబాబు ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టోకే సరైన స్పందన లేదని, ఇక గ్రామ పంచాయతీ మేనిఫెస్టోలతో ఏం ఉద్ధరిస్తారని పెదవి విరుస్తున్నారు. వంద అబద్ధాలు చెప్పయినా సరే చంద్రబాబును కుప్పం నుంచి గెలిపించుకోవాలనే ఆరాటంతో ఇలా చేస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. బాబూ నిన్ను నమ్మం..నీ మేనిఫెస్టోనూ నమ్మమని చెబుతున్నారు.



టీడీపీ నాయకులు పంపిణీ చేసిన గుడుపల్లె గ్రామ పంచాయతీ గ్రామ వికాస పత్రం

మరి ఇన్నేళ్లూ నిద్రపోతున్నావా బాబూ?

40 ఇయర్స్ ఇండస్ట్రీ.. 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నా కుప్పంను ప్రగతి పథంలోకి తీసుకెళ్లని చంద్రబాబు..రాష్ట్రంలో వీస్తున్న 'ఫ్యాను' ప్రభంజనానికి, కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ప్రచారం దెబ్బకు టీడీపీ నాయకులకు దిక్కు తోచడం లేదని ప్రజలే అంటున్నారు. 2014 ఎన్నికలలో 70 వేల నుంచి 80 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని చెప్పిన నాయకులు చివరకు 30,770 మెజార్టీతో గెలిపించారు. ఈసారి మెజార్టీ మాటే మోగానీ ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే టీడీపీ ఓటమి తప్పదేమోననే శంక టీడీపీ నాయకులను పట్టి పీడిస్తోంది.

పంచాయతీ మేనిఫెస్టోలోని కొన్ని అంశాలు

- మండల సచివాలయ భవన నిర్మాణం
- తిమ్మరాయస్వామి ఆలయాభివృద్ధి
- మల్లేశ్వర దేవాలయం అభివృద్ధి
- ఓంశక్తి ఆలయాభివృద్ధి
- మంచినీటి కాలువలు, సిమెంటు రోడ్ల నిర్మాణం
- టీటీడీ కల్యాణ మండపం అభివృద్ధి
- శ్మశానవాటిక అభివృద్ధి
- బాలికోన్నత పాఠశాల ఏర్పాటు
- రైల్వే మైనర్ బ్రిడ్జి నిర్మాణం
- శిరిగిరిపల్లె తిమ్మరాయ దేవస్థాన కమ్యూనిటీ భవనం, స్నానపు గదుల నిర్మాణం
- క్రీడా మైదానం ఏర్పాటు
- రెస్కో ఆఫీసు సెక్షన్ నిర్మాణం
- గ్రంథాలయ భవన నిర్మాణం
- పొన్నన చెరువు అభివృద్ధి
- గుడుపల్లె నుంచి అగరం వరకు చెరువు మీదుగా రోడ్డుకు బ్రిడ్జిల నిర్మాణం
- ఒడ్డు చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం
- బీసీ హాస్టల్ నిర్మాణం

కాడేపల్లె గ్రామానికి సంబంధించి..

- గుడుపల్లె మెయిన్‌రోడ్డు నుంచి శిరిగిరిపల్లె రోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణం
- శివాలయ దేవస్థానం పునర్నిర్మాణం
- తాగునీటి నూతన ట్యాంకు నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు
- అప్పాయి చెరువును అభివృద్ధి పనులు

ఓట్ల కోసం పాట్లు



చంద్రబాబు చెప్పిందే చేయలేదు. ఇప్పుడు ఎన్నికలు దగ్గిర పడేసరికి గ్రామాల వారీగా కావలసినవన్నీ చేస్తామని పంచాయతీ మేనిఫెస్టో పేరిట కరపత్రాలు ఇంటింటా పంచుతున్నారు. ఈ కరపత్రాలను ఎవ్వరూ నమ్మరు. టీడీపీకి ఓట్లు పడవని తెలుసుకుని ఇలాంటి జిమ్మిక్కులు చేసినా బాబును ఎవరూ విశ్వసించే పరిస్థితి లేదు. **చెన్నరాయన్, సర్పంచ్, గుడుపల్లె**

ఇది మరీ కామెడీ సామీ..

గ్రామ వికాస పత్రంలో తిమ్మరాయస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్టు పేర్కొన్నారు. వాస్తవానికి ఏడాది క్రితం ఈ ఆలయ నిర్మాణం ప్రారంభించి పూర్తి చేశారు. జెడ్పీ నిధులు రూ.15లక్షలు, ఉపాధి నిధులు రూ.3లక్షలతో దీనికి వ్యయం చేశారు. అప్పట్లో సర్పంచ్, గ్రామపెద్దలు పనులు ప్రారంభించారు. సున్నం కొట్టే పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. కళ్ల ముందు ఆలయ నిర్మాణం పూర్తయినా.. అభివృద్ధి చేస్తామని కరపత్రంలో పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. 'కోడ్' ఎత్తి వేశాక ఆలయాన్ని ప్రారంభించనున్నట్టు చెప్పారు.



35 ఏళ్లుగా కోరుతున్నా గుడి కట్టించలేదు



మూడు దశాబ్దాలకు పైగా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్నా ఇక్కడ చేసిందే లేదు. తిమ్మరాయస్వామి గుడి కట్టాలని స్థానిక నాయకులు ఆయన్ను ఎన్నోసార్లు అడిగినా పట్టించుకోలేదు. ఇప్పుడు గుడి నిర్మాణం పూర్తయ్యింది. సున్నం కట్టాలి అంతే. కుంబాభి షేకానికి రెడీ అవుతోంది. ఇప్పుడు గుడి కట్టిస్తామని కరపత్రాలలో ముద్రించారు. గుడి పనులు, సీసీరోడ్డు పనులు పూర్తి చేసేశాం. ఇదే గుడిని మళ్లీ వాళ్లు కడ్తారా ఏంది? –రాజప్ప, గుడుపల్లె

మాటపై నమ్మకం లేకనే ఈ కాయితాలు



చెప్పిన మాటపై నమ్మకం లేనప్పుడే ఈ మాదిరి కాయితాలు (మేనిఫెస్టో కరపత్రాలు)ఇండ్ల కాడ వేసిపోయి నారు. ఊర్లలో గుడులు కట్టిస్తామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఎందుకు కట్టలేదప్పా? అంటే ఆయన్కి 35 ఏళ్లు సరిపోలేదా? ఈసారి చెబితే చేసేస్తారని నమ్మకం ఎవ్వర్కీ లేదు. ఓట్ల కోసం వాళ్లు ఏమేమో చేస్తాండారు. –లక్ష్మమ్మ, గుడుపల్లె

పోయినతూరి కూడా ఇట్లే చెప్పినారు



2014లో ఎన్నికలప్పుడు కూడాఇదేమాదిరి చెప్పి నమ్మిపిచ్చినారు. ప్రతిసారీ మోసం చేస్తాండారు. ఎన్నికలు అయిపోతే పత్తా ఉండరు. ఊర్లల్లో గుడులు కట్టిస్తామని ఎప్పట్నుంచో చెప్తానే ఉండారు ఉన్నారు. కానీ టీడీపీ హయాంలో ఒక్క గుడీ కట్టలేదు. ఇప్పుడు గుడులు కట్టిస్తాం...దానికి రోడ్డు ఏపిస్తాం.. అంటే ఎవరూ నమ్మరప్పా! –నాగలక్ష్మి, గుడుపల్లె

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పావనీగౌడ, పార్టీ నాయకులు

వి.కోట: ఎమ్మెల్యే వెంకటేగౌడ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన సతీమణి పావనీగౌడ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని జవునపల్లె పంచాయతీలో పావనీగౌడతోపాటు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసిన వెంకటేగౌడతోపాటు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను మరోసారి గెలిపించాలని పావనీగౌడ, జెడ్పీ చైర్మన్ ఓటర్లను కోరారు. వారు మాట్లాడుతూ, గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించారని అభివృద్ధిని వివరించారు. గతంలో గ్రామాల రోడ్లు అధ్వానంగా ఉండేవని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులకు మహర్దశ ప్రాప్తించిందన్నారు. తారురోడ్లు, సీసీ రోడ్లు వేశామన్నారు. జగనన్నకు ప్రజల్లో పెరిగిన ఆదరణను చూసి భయపడిన చంద్రబాబు కూటమితో కలిసి వస్తున్నాడని, ఆయనకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ యువరాజు దంపతులు, నాయకులు భారతమ్మ, శివరంజని, శ్రీరాములు రెడ్డి, అమరేంద్ర నరేంద్ర, గిరిధర్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.



ఓటర్లను కరపత్రంలో అభ్యర్థిస్తున్న పావనీగౌడ

మేలు చేశాం..మరోసారి గెలిపించండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వెంకటేగౌడ, రెడ్డెప్ప



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ



బైరెడ్డిపల్లె పెద్దచల్లారగుంటలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు పేదలు, పెత్తందార్ల మధ్య సాగే యుద్ధం వంటిదని, పేదల పక్షాన నిలిచిన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వెంకటేగౌడ, రెడ్డెప్ప ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని ముత్తుకూరులో వారిద్దరూ ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమం అందని కుటుంబం, అభివృద్ధి జరగని గ్రామం లేదని గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను సైతం నెరవేర్చి మరోసారి మీ ఆశీర్వాదం కోసం ముందుకు వచ్చామన్నారు. ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్లు అందించామని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేక చంద్రబాబు అసూయతో అడ్డుకోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబు నాయుడికి ప్రజలు గుర్తుకొస్తారని, ఆయన మాయమాటలు, బూటకపు హామీలను నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్నా, సక్రమంగా పథకాలు అందాలన్నా మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా రెడ్డెప్పను, సీఎంగా జగనన్నను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

బైరెడ్డిపల్లె మండలంలో..

బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీని ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ అన్నారు. మండలంలోని పెద్దచల్లారగుంట సచివాలయ పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నాడని, ప్రజలను టీడీపీ నాయకులు మభ్యపెట్టే ప్రయత్నం చేసినా ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ×మేమంతా సిద్ధం× సభలకు వస్తున్న స్పందన చూసి చంద్రబాబు కూటమికి ఓడిపోతామనే భయం పట్టుకుందని, సూపర్ సిక్స్ అంటూ దగా చేయడానికి యత్నిస్తున్న టీడీపీకి గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, మండల కన్వీనర్ కార్తిక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు నారాయణరెడ్డి, రమణారెడ్డి, ఝాన్సీలక్ష్మి, దేవేంద్రరెడ్డి, వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, రవికుమార్, ఎంపీటీసీలు వినాయకం, నాగరాజు, అభినవ్, వైఎస్సార్‌సీపీ నేతలు తబ్రాజ్ బాషా, ఫైజుల్లా, రెడ్డెప్పగౌడు, నాగభూషణంరెడ్డి, శంకరరెడ్డి, వెంకటేష్, వెంకటప్ప, సుబ్రమణ్యం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

- పలమనేరు అసెంబ్లీ బరిలో 14మంది అభ్యర్థులు
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి నలుగురు
- నమోదైన పార్టీ నుంచి ఒకరు, స్వతంత్రులు తొమ్మిదిమంది
- అమర్‌నాథ్ రెడ్డి పేరుతో బరిలో ముగ్గురు అభ్యర్థులు



వెంకటేగౌడ



అమరనాథ్ రెడ్డి



శివశంకర్



శోభ

పలమనేరు: పలమనేరు నియోజకవర్గ సాధారణ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం పూర్తయి మొత్తం 14మంది ఎన్నికల బరిలో మిగిలారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి నలుగురు, నమోదు కాబడిన పార్టీ నుంచి ఒక్కరు, ఇండిపెండెంట్లుగా తొమ్మిది మంది బరిలో నిలిచారు. వీరిలో వైఎస్సార్ సీపీ నుంచి ఎన్ వెంకటేగౌడ(ఫ్యాన్) టీడీపీ నుంచి ఎన్.అమరనాథ రెడ్డి (సైకిల్) కాంగ్రెస్ నుంచి శివశంకర్(హస్తం), బీఎస్పీ నుంచి శోభ(ఏనుగు), వీసీకే నుంచి వినోద్‌కుమార్ (కుండ) గుర్తులున్నాయి. ఇక అమర్‌నాథ్‌రెడ్డి పేరుతో ముగ్గురు బరిలో ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న శంకరప్రసాద్ శర్మ

చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను చిత్తూరు పార్లమెంటు వ్యయ పరిశీలకులు శంకరప్రసాద్ శర్మ పరిశీలించారు. మంగళవారం స్థానిక కట్టమంచి పాఠశాల, షర్మస్ పాఠశాల, పీసీఆర్ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, వసతులను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలవారీగా ఏర్పాట్లను, రూట్ మ్యాప్‌లను కమిషనర్ అరుణ వివరించారు. పరిశీలకుల వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

ఎన్నికలపై ప్రజలకు అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది

రామకుప్పం: మండలంలోని విజలాపురంలో మంగళవారం స్వీప్ ఆధ్వర్యంలో వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మే నెలలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుని హక్కు అన్నారు. ఎన్నికల్లో స్వేచ్ఛగా తమకు నచ్చిన వ్యక్తులకు ఓటు వేసుకోవచ్చన్నారు. ఓటింగ్ ప్రక్రియలో ఎలాంటి అనుమానాలున్నా స్థానిక ఎన్నికల సిబ్బంది, అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఈవీఎంలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం మండల ఏపీఎం లావణ్య, సీసీ జనార్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

కవిత్వంతో ప్రజలను మేల్కొల్పిన మహనీయుడు శ్రీశ్రీ



శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ వెంకటేశులు



సమావేశంలో మాట్లాడుతున్న తులసీనాథం నాయుడు

పలమనేరు:ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా– అంటూ తన తన కవిత్వంతో ప్రజలను మేల్కొల్పిన మహనీయుడు శ్రీశ్రీ అని పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు అన్నారు. మంగళవారం కళాశాలలోని తెలుగు విభాగం శ్రీశ్రీ జయంతిని నిర్వహించింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రిన్సిపల్ మాట్లాడారు. రెండు పదుల వయస్సులోనే తన సాహితీ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా శ్రీశ్రీ మారారన్నారు. ఆయన కవిత్వం జనం గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఇదే కార్యక్రమాన్ని పట్టణంలోని కళామందిరంలోనూ నిర్వహించారు. శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం, ఖడ్గ సృష్టి పుస్తకాలను ఆయన చిత్రపటం ముందుంచి నివాళులర్పించారు. నేటి కవులు, రచయితలు శ్రీశ్రీ మార్గంలో పయనించాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు అన్నారు. కార్యక్రమాల్లో డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు వాసు, సజని, నందీశ్వరయ్య, సమితి కార్యదర్శి పుష్ప, చంద్రశేఖరయ్య, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి ప్రచారం



పుంగనూరు: పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేడు బుధవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి ఉదయం 7 గంటలకు బ్రాహ్మణవీధిలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రచారంలో వార్డు కౌన్సిలర్లు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తప్పక పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



బీపీ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తవణంపల్లె: వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తవణంపల్లె మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎగువ మారేడుపల్లెలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక 47 మంది రోగులకు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీహెచ్‌ఓకు సన్మానం



సుగుణవతి దంపతులకు సన్మానం

ఐరాల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌ఓగా ఉద్యోగ విరమణ చేసిన సుగుణవతికి అభినందన సన్మాన సభ స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించారు. సభకు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 42 సంవత్సరాలుగా సుగుణవతి చేసిన సేవలను కొనియాడారు. చేసే పనిపట్ల అంకితభావం, విధి నిర్వహణలో నిబద్ధత చూపిన వారు వృత్తిలో రాణిస్తారని పేర్కొన్నారు. అనంతరం సుగుణవతి దంపతులను ఆయన వైద్య సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ పూర్ణలత, డాక్టర్ లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

ఆర్బీకేలకు చేరిన వేరుశనగ విత్తన కాయలు



బొమ్మయ్యగారిపల్లె ఆర్బీకేకు చేరిన వేరుశనగ కాయలు

రొంపిచెర్ల: ఖరీఫ్ సీజన్ సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు మండలంలోని రైతు భరోస కేంద్రాలకు మంగళవారం చేరాయి. మొత్తం 690 క్వింటాళ్లు వచ్చినట్లు మండల ఇన్‌చార్జి ఏఓ శ్రీనివాస్ తెలిపారు. గానుగచింతకు 150 క్వింటాళ్లు, పెద్దమల్లెలకు 120 క్వింటాళ్లు, రొంపిచెర్ల-1కు 70 క్వింటాళ్లు, రొంపిచెర్ల-2కు 79 క్వింటాళ్లు, మోటుమల్లెల, బొమ్మయ్యగారిపల్లె, బండకిందపల్లె ఆర్బీకేలకు 90 క్వింటాళ్లు చొప్పున వచ్చినట్లు తెలిపారు. చిచ్చిలివారిపల్లెకు 120 క్వింటాళ్లు రావాల్సి ఉందన్నారు. త్వరలోనే రైతులకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

మానవత్వం చాటుకున్న ముస్లిం జేఏసీ

- అనాథ వృద్ధురాలికి అంతిమ సంస్కారాలు



అంతిమ సంస్కారాలు నిర్వహించిన జేఏసీ సభ్యులు, పోలీసులు

బంగారుపాళెం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనాథ వృద్ధురాలికి మంగళవారం మండల ముస్లిం జేఏసీ సహకారంతో పోలీసులు అంతిమ సంస్కారాలను నిర్వహించారు. ఐదు రోజుల క్రితం గుండ్లకట్టమంచి గ్రామం వద్ద చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి పక్కన నడిచి వెళ్తున్న వృద్ధురాలిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందిన విషయం తెలిసిందే. మృతిచెందిన వృద్ధురాలి చిరునామా కోసం పోలీసులు విచారణ సాగించారు. చిరునామా లభించకపోవడంతో మంగళవారం తగ్గువారిపల్లెలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఏఎస్ఐ మల్లప్ప, ముస్లిం జేఏసీ అధ్యక్షుడు ఫిరోజ్ అహ్మద్, సభ్యులు షంషీర్, శేటు, ఫిరోజ్, మాలిక్, శరత్, రాజేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు: గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు జన్మభూమి కమిటీ ద్వారా వాళ్లకి కావలసిన వారికి మాత్రమే పింఛన్లను అందించేవాళ్లు. ప్రభుత్వం 1000 మందికి కేటాయిస్తే 250 మందికి మాత్రమే అందజేసేవారు. అది కూడా పంచాయతీ కార్యాలయాల వద్ద, పోస్టాఫీస్, రచ్చబండ వద్ద అధికారులు అందజేసేవారు. ఆ రూ.200 పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండి ఇబ్బందిపడి తీసుకెళ్లేవారు. గత ప్రభుత్వం రూ.1000 మించి పింఛన్ అందజేయలేదు.

నేడు: ఈ ప్రభుత్వం రాగానే ముందుగా పింఛన్లపై దృష్టి పెట్టింది. వలంటీర్ల ద్వారా ప్రతినెలా 1వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందజేసేలా చేసింది. వేకువజామునే పింఛన్ డబ్బులు చేతికి అందుతున్నాయి. ఆ నిమిషం అవ్వ, తాతల కళ్లలోని సంతోషం వెలకట్టలేనిది. ఈ ప్రభుత్వంలో ఇప్పుడు పింఛన్ రూ.3వేలను సంతోషంగా అందుకుంటున్నారు.

ఇంటి వద్దకే పంపింఛన్

- నాడు పింఛన్ కోసం పడిగావులు
- నేడు ఇంటి వద్దకే వచ్చి ఇచ్చే ఏర్పాట్లు
- సచివాలయాల ఏర్పాటుతో పెనుమార్పులు
- నేడు ఖాతాల్లో పింఛన్
- నియోజకవర్గానికి రూ.11 కోట్లు



నాడు.. చిటిపిరాళ్లలో పింఛన్ కోసం పడిగాపులు

పూతలపట్టు: గ్రామ వలంటీర్లు ఈ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన తెల్లవారకముందే లబ్ధిదారుల ఇంటికెళ్లి వలంటీర్లు పింఛన్లు ఇచ్చి వెళుతున్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో గతంలో ఉన్న పింఛన్ ఇబ్బందులన్నీ ఈ ప్రభుత్వంతో తొలగిపోయాయి.

నాడు పింఛన్ కోసం అవస్థలు..

గతంలో పింఛన్లు తీసుకునేందుకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పంచాయతీ కార్యాలయాల వద్ద ఇచ్చే పింఛన్ కోసం అక్కడికి వెళ్లి పడిగాపులు కాసేవారు. ఒకటో తేదీన మొదలుపెడితే ఏడెనిమిది తేదీల వరకూ పింఛన్లు ఇస్తూనే ఉండేవారు. పోస్టాఫీసుకు మార్చిన తరువాత కూడా పింఛన్లు తీసుకునేందుకు పడిగాపులు ఇంకా ఎక్కువయ్యాయి. పింఛన్ కోసం వెళ్లి పడిగాపులు కాసి సొమ్మసిల్లి పడిపోయిన వారు ఉన్నారు. నేడు తెల్లవారుజామునే వలంటీర్లు ఇంటికొచ్చి తలుపుతట్టి పింఛన్ ఇచ్చి వెళుతున్నారు. గతంలో కొత్తగా ఎవరన్నా పింఛన్ కోసం దరఖాస్తు పెట్టుకోవాలంటే సంబంధిత కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగేవారు. నేడు అర్హత ఉంటే వలంటీర్లే దరఖాస్తులు తీసుకెళ్లి పింఛన్లు అందజేస్తున్నారు.



ఇంటికెళ్లి పింఛన్ అందజేసిన వలంటీర్(3 నెలల ముందు)

ఓర్వలేక కుట్ర..

వలంటీర్లు లబ్ధిదారులకు పింఛన్ అందిస్తుండడం ఓర్వలేని తెలుగు తమ్ముళ్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్లు పింఛన్ అందించకూడదనే ఉద్దేశంతో పంపిణీ చేయకుండా ఆపేశారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఎండల్లో సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

నేడు బ్యాంకు ఖాతాల్లో పింఛన్ నగదు..

మే నెల పింఛన్ లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతాయని అధికారులు తెలిపారు. ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతా లబ్ధిదారులకు నగదు జమ అవుతాయి. బ్యాంకు ఖాతాలు లేని లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది ఇంటికి వెళ్లి అందజేస్తారు. కొన్ని అనివార్యకారణాల వల్ల పింఛన్ బ్యాంకులో జమ కాకపోతే వారి పరిధిలోని సచివాలయం ఖాతాల్లోకి జమవుతాయి. సచివాలయాల సిబ్బంది గుర్తించి వారికి నగదును అందజేస్తారు. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రతినెలా 48,396 మంది లబ్ధిదారులకు రూ.11,79,56,500 కోట్లను వెచ్చిస్తోంది.

ఈ ప్రభుత్వ రుణం తీర్చుకోలేనిది



గత ప్రభుత్వంలో పింఛన్ కోసం ఇబ్బంది పడేవాళ్లం. ఈ ప్రభుత్వం వచ్చాక 1వ తేదీ తెల్లవారుజామున ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి పింఛన్ అందజేస్తున్నారు. ప్రస్తుతం రూ.3వేలు పింఛన్ తీసుకుంటున్నాను. ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.

బి.ఆదెమ్మ, పూతలపట్టు

ఈ ప్రభుత్వం ఆదుకుంది



కన్న బిడ్డలే ఒకానొక సమయంలో తల్లిదండ్రులను చూసుకోరు. అలాంటిది మాలాంటి వారు ఎవరిపై ఆధారపడకుండా ప్రతినెలా వచ్చే పింఛన్ డబ్బులతో జీవిస్తున్నాం. ప్రస్తుత ప్రభుత్వం ప్రతినెలా ఒకటవ తేదీన వలంటీర్లతో మాకు పింఛన్ అందిస్తోంది. ఈ ప్రభుత్వం మళ్లీ రావాలి.

శ్రీనివాసులరెడ్డి, ఐరాల

మళ్లీ ఈ ప్రభుత్వమే రావాలి



రానున్న సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ ఈ ప్రభుత్వమే రావాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు పింఛన్ అందుకుంటున్నాం. మా సమస్యలు తెలుసుకుని పరిష్కరించే నాయకుడే మళ్లీ సీఎంగా రావాలి.

చిన్నమ్మ, తవణంపల్లి

హామీలన్నీ నెరవేర్చి ఓట్లు అడుగుతున్నాం



నారాయణరెడ్డి, కిషోర్‌రెడ్డిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌కుమార్

- పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

పూతలపట్టు: ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చామని, అందుకే ప్రజలను ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం పోలవరం, వేనూతనపల్లి, పంటపల్లి, గొడుగుచింత పంచాయతీ పరిధిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ పరిధిలో సభలను నిర్వహించి ఓటర్లతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో విడుదల చేసిన మేనిఫెస్టోను వంద శాతం అమలు చేశారని, ఇప్పుడు ఆ నవరత్నాలను కొనసాగించడంతోపాటు అమలు చేయగలిగిన పథకాలను మేనిఫెస్టోలో చేర్చారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని తెలిపారు. టీడీపీ నేతలు వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్ద పింఛన్ అందకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

పోలవరం పంచాయతీలో టీడీపీ సానుభూతిపరులైన ఎస్.నారాయణారెడ్డి, ఎస్.కిషోర్‌రెడ్డి కుటుంబసభ్యులు మంగళవారం సునీల్‌కుమార్ సమక్షంలో, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకుని వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, నేతలు నిరంజన్‌రెడ్డి, అమర్నాథరెడ్డి, చంద్ర, షణ్ముగం, నాగరాజ, సుబ్రమణ్యం, సర్పంచులు నిర్మలమ్మ, మణి, మాసిలామణి, ప్రవీణ్, ఎంపీటీసీలు క్రిష్ణమ్మ, యతీష్, కోఆప్షన్ మెంబర్ ఖాదర్, మండల యువత అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు భరత్, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు. స్త్రీ,శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, జిల్లా యువత అధ్యక్షుడు హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు పాటూరులో ప్రచారం..

బుధవారం ఉదయం పాటూరు, సాయంత్రం బండపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రచారంలో డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని కోరారు.



మాట్లాడుతున్న సునీల్‌కుమార్



హాజరైన ప్రజలు

అభివృద్ధిని ఓర్వలేక తెలుగు తమ్ముళ్ల కుట్రలు



విలేకరులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

పూతలపట్టు: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తెలుగుతమ్ముళ్లు కుట్రలకు తెరలేపుతున్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'టీడీపీ సానుభూతిపరులకు నీళ్లు బంద్' శీర్షికతో ప్రచురితమైన వార్త అవాస్తవం. పూతలపట్టు మండల కేంద్రంలోని పక్కాలగుట్టలో తాగునీటి కోసం గత సంవత్సరంలో పంచాయతీ నిధులతో తాగునీటి కొళాయిలను ప్రభుత్వం కల్పించింది. అప్పటి నుంచి పక్కాలగుట్ట ప్రజలకు ఇంటి వద్దే కొళాయిల ద్వారా తాగునీటిని అందిస్తోంది. ప్రభుత్వం పక్కాలగుట్ట ప్రజలకు అత్యవసరమైన నీళ్లు, కరెంట్, రోడ్డు కేటాయించి అభివృద్ధిపరంగా ముందుకు సాగుతోంది. దీని ఓర్వలేని కొందరు తెలుగు తమ్ముల్లు పక్కాల గుట్టలో టీడీపీ సానుభూతిపరులకు నీళ్లు బంద్ చేసినట్లు మంగళవారం ఎంపీడీఓకు అర్జీని అందజేశారు. దినపత్రికలో సానుభూతిపరుడు ఈనెల 22న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ నామినేషన్‌కు రావడం వల్ల నీళ్లు బంద్ చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం పక్కాలగుట్ట ప్రజలు సాక్షితో మాట్లాడుతూ దినపత్రికలో వచ్చినవి అవాస్తమని తేల్చిచెప్పేశారు. వారికి తాగునీటి అందుబాటులో ఉందని, పక్కాలగుట్టలోని ప్రజలందరికీ తాగునీరు సరఫరా అవుతుందని తెలిపారు.

విలువలతో కూడిన విద్య అవసరం



పుంగనూరు: పిల్లలకు చిన్నతనం నుంచి విలువలతో కూడిన విద్య, నడవడిక అవసరమని వీటిని అలవర్చేందుకు శిక్షణ ఇస్తున్నట్లు శ్రీసత్యసాయి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని షిరిడీ సాయిబాబా జ్ఞానమందిరంలో పిల్లలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్య, ఆటలు, చిత్రలేఖనం, మైండ్‌గేమ్స్, నీతికథలు, వ్యాయామం, సంగీతం, శ్లోకాలు, భగవద్గీత పఠనం, ఓంకార ప్రాధాన్యతలపై ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణకు ఆసక్తి గల విద్యార్థులు 6 సంవత్సరాల నుంచి 13లోబడిన వారు చేరవచ్చునని తెలిపారు. బాలవికాస్ ఉపాధ్యాయులు హేమలత, సాయి రోహిత్, భారతి, భువనేశ్వరి, సుశీలమ్మ పాల్గొన్నారు.

నేడు మొగిలివారిపల్లెలో ప్రచారం

బంగారుపాళెం: మండలంలోని మొగిలివారిపల్లె పంచాయతీలో నేడు బుధవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

సంక్షేమ సారథికి పట్టం కడదాం





ముట్టుకూరులో ప్రతాప్‌సుందర్‌రాయల్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి ప్రచారం, తవణంపల్లెలో హరిరెడ్డి

తవణంపల్లె: సంక్షేమసారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ సీఎంగా పట్టం కడదామని వైఎస్సార్‌సీపీ నేతలు ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ముట్టుకూరు, ఎగువ తడకర పంచాయతీల్లోని గ్రామాల్లో నేతలు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలతో ప్రచారం చేశారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి పూతలపట్టు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌ను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, మండల ఇన్‌చార్జి ఎంపీపీ ప్రతాప్‌సుందరరాయల్‌రెడ్డి, నేతలు హరికృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పెదబాబురెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కుమార్, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, శరత్‌రెడ్డి, రవిరెడ్డి, జగన్నాథరెడ్డి, రాజేంద్రరెడ్డి, చినబాబురెడ్డి, మధుకుమార్, సాయిరెడ్డి, తేజారెడ్డి, సుజిత్‌రెడ్డి,నాని, ప్రకాష్‌బాబురెడ్డి, నితిన్‌రెడ్డి, జయరాంరెడ్డి, భూపతిరెడ్డి, రాజా, ప్రసాద్‌రెడ్డి, బాబునాయుడు పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: పాలకల పంచాయతీలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, పాలకల ఎంపీటీసీ సభ్యుడు సాగర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ శ్రేణులు టెరిన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామచంద్ర, వేణుగోపాల్‌నాయుడు, సురేంద్రరెడ్డి, ధనంజయ, ప్రసాద్ పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: మండలంలోని ముస్లింలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి అభ్యర్థులను గెలిపించాలని మండల కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌అహ్మద్, మండల మైనారిటీ అధ్యక్షుడు హిదాయత్, ఉమ్మర్, దిలీప్, అల్తాఫ్, సుహేల్, రసూల్ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.



లక్ష్మీపురంలో నేతల ప్రచారం

- వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే, చిత్తూరు ఎంపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. మొగిలి, జయంతి, మిట్టూరు, వినాయకపురం, లక్ష్మీపురం, గాండ్లపల్లె, గౌరీశంకరపురం ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచులు మనోహరి, వళ్లెమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్యామల, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, బీసీ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు దొరస్వామి, కృష్ణమూర్తి, నాగరాజ, కామరాజు, త్యాగరాజులు, సచివాలయ కన్వీనర్ మునీంద్ర, మండల రైతు సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, శేఖర్‌రెడ్డి, జగదీష్, మొగిలి, గాండ్లపల్లె యూత్ అధ్యక్షులు గజేంద్ర, కుమార్, ప్రభాకర్, శైలేష్, రెడ్డెప్ప పాల్గొన్నారు.



ఐరాల: పాలకలలో చంద్రశేఖర్‌రెడ్డి, నేతలు,



రాగిమాను పెంటలో నేతల ప్రచారం

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం!



రొంపిచెర్లలో నేతల ప్రచారం



బాగేపల్లెలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

పుంగనూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి పుంగనూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఆ పార్టీ నేతలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. బాగేపల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, కుమ్మరనత్తం పంచాయతీలో సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పట్టణంలోని ఎంబీటీ రోడ్డులో పీఆర్ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, శరణ్, వరదారెడ్డి, పీఎల్ శ్రీధర్, రామకృష్ణ ప్రచారం చేశారు. మేలుపట్లలో కౌన్సిలర్ కమలమ్మ, నేత బాలు, రహ్మత్‌నగర్‌లో కౌన్సిలర్ సాజిదాబేగం ప్రచారం చేశారు. కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, పూలత్యాగరాజు, అర్షద్‌అలి, రేష్మా, రాఘవేంద్ర, భారతి, రెడ్డెమ్మ, కాళిదాసు, జేపీ యాదవ్, సుప్రియ, పద్మావతమ్మ, నరసింహులు ఆయా వార్డులలో ప్రచారం చేశారు. దోబీకాలనీలో నేతలు శ్రీనివాసులు, హేమంత్ ప్రచారం చేశారు. నేతలు హేమచంద్ర, రామమోహన్‌రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.



పుంగనూరు రహ్మత్ నగర్‌లో కౌన్సిలర్ సాజిదాబేగం ప్రచారం

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందామని ఆపార్టీ నేతలు తెలిపారు. కల్లూరు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతిఇంటా కరపత్రాలను పంపిణీ చేస్తూ పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, సర్పంచ్ షకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, సౌకత్‌అలీ, నజీర్, షాజహాన్, ఫయాజ్, షారూక్ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: రానున్న ఎన్నికలలో పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రొంపిచెర్లలో మంగళవారం ఆ పార్టీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, నేతలు నీలుఫర్, చెంచురెడ్డి, బషీర్, కరీముల్లా, నాగిశెట్టి రెడ్డెన్న, మల్లికార్జునరెడ్డి, చిన్న నాగరాజ, అలీంఖాన్, సిరాజీవున్నీషా, లక్ష్మయ్య, మస్తాన్ పాల్గొన్నారు.



మేలుపట్లలో కౌన్సిలర్ కమలమ్మ, బాలు ప్రచారం



కల్లూరులో నేతల ప్రచారం